క్లుప్తంగా

రూ.1.55 కోట్లు మంజూరుపై హర్షం

వీపనగండ్ల: గ్రామంలో అభివృద్ధి పనులకు గాను రూ.1.55 కోట్లు మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు పుల్గర్‌చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరేష్, గురుక కుర్మయ్యలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ప్రధాన రోడ్లకు ఇరువైపుల సైడ్ డ్రెయినేజీల నిర్మాణం కోసం రూ.కోటీ 20 లక్షలు మంజూరు కాగా, అందులో రూ.40 లక్షలు ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా, మరో రూ.80 లక్షలు ఆర్‌అండ్‌బీ నుంచి మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలో గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం రూ.22 లక్షలు, ఆరోగ్య ఉపకేంద్రం కోసం రూ.16.5లక్షలు మంజూరు చేయించారని వారు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన అనుమగళ్ల ఎల్లమ్మకు రూ.21 వేలు, భూతగళ్ల శ్వేతకు రూ.13 వేల చెక్కులను కాంగ్రెస్ నాయకులు విష్ణు అందజేశారు. మంత్రి జూపల్లికి, చెక్కుల మంజూరుకు కృషి చేసిన మండల కాంగ్రెస్ నాయకులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పగలే వెలుగుతున్న వీధి దీపాలు



వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని కొత్త సూగూరులో ఆన్‌ఆఫ్ స్విచ్‌లు లేక పోవడంతో వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయి. వాటిని పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నిరంతరం వీధి దీపాలు వెలగడంతో మరమ్మతులకు గురికావడంతో పాటు విద్యుత్ వృథా అవుతోందని పేర్కొంటున్నారు. ఆన్‌ఆఫ్ స్విచ్‌లు విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పిడుగుపాటుకు గొర్రెలు మృత్యువాత



గోపాల్‌పేట: మండలంలోని బుద్దారం పాటిగడ్డ తండా సమీపంలో పిడుగుపడటంతో ఐదు గొర్రెలు, ఒక మేకపిల్ల మృత్యువాత పడ్డాయి. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన కుర్వ నాగేంద్రం, కుర్వ నారాయణలు ఆదివారం సాయంత్రం బుద్దారం పాటిగడ్డ సమీపంలోని పొలాల్లో గొర్రెలు మేపుతున్నారు. సాయంత్రం సమయంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో చెట్టుకింద మేస్తున్న ఐదు గొర్రెలు, ఒక మేకపిల్ల అక్కకక్కడే మృత్యువాత పడ్డాయి. వాటి విలువ రూ.80వేలు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

హైదరాబాద్‌కు తరలిన వనపర్తి వాసులు

వనపర్తిటౌన్: ఈనెల 27న తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కానున్న దేవర మూవీ ఆడియో రిలీజ్ ఫంక్షన్‌కు ఆదివారం వనపర్తి జూనియర్ ఎన్టీఆర్ ప్రెసిడెంట్ టీఎస్ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వాసులు హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ మేరకు హైటెక్ సిటీ నోవాటెల్ హోటల్‌లో నిర్వహించే ఫంక్షన్‌కు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. తరలిన వారిలో కొత్తగొల్ల శంకర్, శివ శంకర్, కృష్ణ, అనిల్, శివాజీ, తదితరులు ఉన్నారు.

ఘనంగా మల్లె మైసమ్మ పండుగ

ఖిల్లాఘనపురం: మండలంలోని పర్వతాపురం గ్రామంలో తండా రోడ్డుకు ఉన్న మల్లె మైసమ్మ పండుగ ప్రజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయం దగ్గర ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. కొందరు అమ్మవారికి పొట్టేళ్లను కోసి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

శంకుస్థాపనకే పరిమితం

- అప్పారెడ్డిపల్లి – ఆముదంబండ తండా బీటీ, బ్రిడ్జి
- రూ.4.70 కోట్ల నిధులు మంజూరు
- పనులు ప్రారంభించి వదిలేసిన కాంట్రాక్టర్



ఖిల్లాఘనపురం మండలం అప్పారెడ్డిపల్లిలో బీటీ రోడ్డు కోసం శంకుస్థాపన చేసిన శిలాఫలకం

ఖిల్లాఘనపురం: మండలంలోని అప్పారెడ్డిపల్లి నుంచి ఆముదం బండ తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ టెండర్ తీసుకున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టక పోవడంతో పలు గ్రామాలు, గిరిజన తండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. అధికారులు సంబంధిత కాంట్రాక్టర్‌తో వెంటనే పనులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



బీటీ వేయాల్సిన పర్వతాపురం రోడ్డు

రూ.4.70 కోట్ల నిధులు మంజూరు

మండలంలోని అప్పారెడ్డిపల్లి – పర్వతాపురం, గార్లబండ తండా మీదుగా బీటీ రోడ్డు నిర్మాణం కోసం నాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో సర్వే చేయించి నివేదికను ప్రభుత్వానికి పంపించారు. దీంతో పీఎంజీఎస్‌వై పథకం ద్వారా రూ.4.70 కోట్ల నిధులు మంజూరయ్యాయి. టెండరు ప్రక్రియ పూర్తి అయింది. కాంట్రాక్టర్ ఇప్పుడు పనులు చేయడం లేదు. ఇటీవల ఫార్మేషన్ పనులు పర్వతాపురం గ్రామం దగ్గర కొంత చేసి ప్రగతిలో ఉన్నట్లుగా అధికారులకు చూపి వదిలేశాడు, ఇప్పటికైనా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రెండు గ్రామాలు.. నాలుగు గిరిజన తండాలకు మేలు

మండలంలోని అప్పారెడ్డిపల్లి – ఆముదంబండ తండా వరకు 7.3 కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణంతో పాటుగా మార్గమధ్యలో పర్వతాపురం శివారులో ప్రత్యేకంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నిధులు మంజూరు చేయించిన అప్పటి మంత్రి నిరంజన్‌రెడ్డి పనులకు 2021 జూన్ 8న శంకుస్థాపన చేశారు. కాని కాంట్రాక్టర్ మాత్రం ఇప్పటికి పనులు చేపట్టడంలేదు. ఈ రోడ్డు పనులు పూర్తయితే అప్పారెడ్డిపల్లి, పర్వతాపురం, షాపురం ఊరంచుతండా, ఆముదంబండ తండా, కోతుల కుంట తండా, కర్నెతండా ల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఈ విషయమై పంచాయతీ రాజ్ శాఖ ఏఈ రమేష్ నాయుడును వివరణ కోరగా ఈ రోడ్డు విషయాన్ని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

రోడ్డు పనులు వెంటనే చేయించండి



మా ఊరు నుంచి పర్వతాపురం వెళ్లే మట్టి రోడ్డు పూర్తిగా పాడైంది. వాగులో బ్రిడ్జి లేక పోవడంతో చిన్న వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది. రోడ్డు, బ్రిడ్జి వేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. భూమిపూజ చేశారు. కానీ రోడ్డు పనులు చేయడం లేదు. పైఅధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని రోడ్డు పనులు చేసేలా చర్యలు తీసుకోవాలి.

– చెన్నయ్య, అప్పారెడ్డిపల్లి

మంజూరైన పనులను పూర్తి చేయించాలి

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



వీపనగండ్లలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

వీపనగండ్ల: గత ప్రభుత్వ హయాంలో పలు అభివృద్ధి పనులు మంజూరు చేయించామని, వాటిని వెంటనే పూర్తి చేయించాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం రూ.కోటీ 75లక్షలు మంజూరు చేయించామని, పోలీస్ సర్కిల్ కార్యాలయం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. వాటిని తెప్పించడంలో కాంగ్రెస్ నాయకులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు. కాల్వల ద్వారా సాగునీరు అందించేందుకు బొల్లారం, వల్లభాపురంలో మినీ రిజర్వాయర్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వాటిని వెంటనే పూర్తి చేయిస్తే పలు గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కమలేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎత్తం బాలస్వామి, సర్దార్, సాయిబాబ, నారాయణరెడ్డి, వేణుమాదవ రెడ్డి, షమీ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే జీఎమ్మార్ రాక

కొత్తకోట రూరల్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకానికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేసేందుకు సోమవారం కొత్తకోటకు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి రానున్నట్టు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేస్త్రీ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు పట్టణంలోని బీపీఆర్ ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ప్రొసిడింగ్స్ ఎమ్మెల్యే అందజేస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు.

స్నేహితురాలికి ఆర్థిక సాయం



వనపర్తి రూరల్: పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన తోటి స్నేహితురాలు భాగ్యలక్ష్మి భర్త కృష్ణయ్య గత కొద్దిరోజుల క్రితం అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆమె స్నేహితులు బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు పోగు చేసిన రూ.42 వేల ఆర్థిక సాయం ఆదివారం భాగ్యలక్ష్మికి అందజేశారు. స్నేహితులకు ఎలాంటి కష్టమొచ్చినా ఆదుకునేందుకు కలిసికట్టుగా ఉండాలని పేర్కొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్: మక్తల్ నియోజక వర్గంలోని మండలాల అభివృద్ధే ధ్యేయంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముందుకెళ్తున్నారని కాంగ్రెస్‌పార్టీ నాయకులు మణివర్ధన్‌రెడ్డి, కుర్ని రవికాంత్, అక్షర నాగేష్, రమేష్‌యాదవ్, రఫీక్, ఈర్లదిన్నె శ్రీను, బుచ్చన్న తెలిపారు. ఆదివారం ఆత్మకూర్‌లోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో వారు సమావేశమై మాట్లాడారు. పూర్వ వైభవం కోల్పోయిన ఆత్మకూర్‌ను దశల వారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో రోజురోజుకు అసహనం పెరుగుతుందన్నారు. సోమవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర గీత కార్మిక విభాగం చైర్మన్ కేషం నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 11గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ ఉంటుందని తెలిపారు. బాలకిష్టాపూర్‌లో రూ.500లకు సిలిండర్ పంపిణీ చేస్తారన్నారు. సమావేశంలో నాయకులు వంశీ, గంగ, శంషీర్, అంజి, రవికుమార్‌రెడ్డి, జహంగీర్, నవీన్, సాయిచరణ్, వెంకటేష్, బన్నీ, కిరణ్, చేతన్, శ్రీహరి, గౌతం పార్థు ఉన్నారు.

మనగుడి మన బాధ్యత



వనపర్తి రూరల్: పెబ్బేరు పట్టణంలో హిందూ జాగృతం ఆధ్వర్యంలో ఆదివారం మనగుడి మన బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని కిష్టారెడ్డిపేట వేణుగోపాలస్వామి ఆలయం చుట్టూ పారిశుద్ధ్య పనులు, పిచ్చి మొక్కల తొలగించడంతో పాటు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ హిందూ జాగృతం సభ్యులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో సీతారాం పేరు చెరగనిది



సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

వనపర్తిటౌన్: దేశ చరిత్రలో సీతారం ఏచూరి పేరు చెరగనిదని, కమ్యూనిస్ట్ లోకానికి సీతారాం ఏచూరి తీరని లోటని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అధ్యక్షతన కామ్రేడ్ సీతారం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కమ్యూనిస్ట్ మేధావి సీతారాం ఏచూరి అని, ఆయన రాజకీయ ప్రస్థానం 1974 నుంచి మొదలైందని, 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా సీపీఐ(ఎం)లో చేరారని గుర్తుచేశారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారని, 2015లో పార్టీ 5వ, సారి, 2018, 2021 లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవకంగా ఎన్నికయ్యారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మత ఉన్మాదం పెరుగుతున్న తరుణంలో సీతారాం ఏచూరిలాంటి కమ్యూనిస్ట్‌ను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఆయనకు నిజమైన నివాళి ఉన్మాదంపై పోరాటం చేయడమే అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గట్టుయాదవ్, సీపీఎం నాయకుడు వినయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ రాములు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా, రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ మురళీధర్, బుచ్చయ్య, ఆనంద్, నరసింహ, ఆంజనేయులు, నాగేశ్వర్, మహిమూద్, ఆంజనేయులు, లక్ష్మి, బాల్‌రెడ్డి, మేకల ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

అమరచింత: మండలంలో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొనేందుకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమవారం వస్తున్నారని ఎంపీడీఓ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నాగల్ కడ్మూర్, అమరచింతలో మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు అందిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల మహిళలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వృథాగా డంపింగ్ యార్డు

అమరచింత: డంపింగ్ యార్డ్‌కు చేరిన చెత్తలో ప్లాస్టిక్, ఇనుము, గాజు పదార్థాలను వేరు చేయడానికి వీలుగా ఏర్పాటు చేసిన షెగ్రిగేషన్ షెడ్ నిరుపయోగంగా ఉంది. అమరచింత మున్సిపాలిటీలో షెగ్రిగేషన్ షెడ్ రూ.25 లక్షలతో నిర్మించారు. ప్రస్తుతం డంపింగ్ యార్డును మస్తీపురం శివారుకు మారుస్తుండటంతో లక్షల వెచ్చించి నిర్మించిన షెడ్ మరుగున పడింది.



నిరుపయోగంగా షెగ్రిగేషన్ షెడ్

సభ్యత్వంతోనే బీజేపీకి మద్దతు

ఆత్మకూర్: బీజేపీ సభ్యత్వం తీసుకోని పార్టీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కనకరాజు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు తమ్మలి విజయ్ అన్నారు. ఆదివారం ఖానాపూర్‌లో బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. గతం కంటే అధిక శాతం సభ్యత్వ నమోదుకు సీనియర్ నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సూరి, తిరుపతి, మారుతి, వినోద్, శివశంకర్, తదితరులు ఉన్నారు.

కాల్వకు సాగునీరు విడుదల

- సంతోషంలో రైతులు

సాక్షి ఎఫెక్ట్..

పాన్‌గల్: 'సాగునీరు రాక ఇబ్బందులు' అనే శీర్షికతో ఆదివారం 'సాక్షి' దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి కేఎల్ఐ కాల్వకు సాగునీరు విడుదల చేశారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాల్వ ద్వారా సాగునీటి సామర్థ్యం తక్కువగా ఉండటంతో చివరి ఆయకట్టు గ్రామాల రైతులకు నీరు రాక పంటలు ఎండు మొఖం పడుతున్నాయనే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సాగునీరు చివరి ఆయకట్టు గ్రామాలకు వచ్చే విధంగా చేసిన 'సాక్షి' దినపత్రికకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



కేఎల్ఐ కాల్వలో ప్రవహిస్తున్న సాగునీరు

హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం



నాచహల్లిలో సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వనపర్తి రూరల్: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చక పోవడంతో ప్రజలో తీవ్ర వ్యతిరేకత ఉందని జిల్లా బీజేపీ నాయకుడు పురుషోత్తం రెడ్డి అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు సండా వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని సవాయిగూడెం, నాచహళ్లి, కిష్టగిరి గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్, గువ్వల శివ, ఎస్ విశ్వేశ్వర్‌రెడ్డి, నరేష్, నాగరాజు, అంజయ్య నాయుడు, వెంకటేష్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లకు మరమ్మతు

వనపర్తి రూరల్: శ్రీ రంగాపురం మండలంలోని తాటిపాములలో వర్షాలకు అంతర్గత రోడ్లు దెబ్బతిన్నాయి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి సూచనలతో గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్యనాయుడు రోడ్లపై మట్టి వేయించి మరమ్మతులు చేయించారు. గ్రామ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మతు చేయిస్తున్న నాయకులు

రాష్ట్ర ట్రెజరర్‌కు సన్మానం

కొత్తకోట రూరల్: రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్‌గా ఎన్నికైన కొత్తకోట పట్టణానికి చెందిన విశ్వనాథం వెంకటరమణను పలువురు నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు పి.విశ్వేశ్వర్, కౌన్సిలర్ రాములు యాదవ్, నర్సింహాగౌడ్, విశ్వనాథం గంగాధర్‌శెట్టి, బాలరాజు, తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.10లక్షల విరాళం

ఆత్మకూర్: మండలంలోని మూలమల్ల గ్రామంలో శ్రీపాండురంగస్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం గ్రామానికి చెందిన ఎన్నారై రఘునాథ్‌రెడ్డి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఆదివారం గ్రామంలోని ఆలయంలో వేదపండితుడు శ్రీధర్ జ్యోషి ఆధ్వర్యంలో గ్రామస్తులు సమావేశమయ్యారు. ఆలయ నూతన నిర్మాణంపై చర్చించారు. సుమారు రూ.1.50 కోట్ల నిధులు సమకూర్చాలని, దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి పాటుపడుతామని, శ్రీపాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు భక్తులందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వినయ్‌కుమార్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, కోశాధికారి వేణుగోపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, నిర్వాహకులు, ప్రతాప్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జక్కన్న, బాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, భీమన్న, గజేంద్రరెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీ కానిస్టేబుల్‌కు ఘనంగా సన్మానం

ఖిల్లాఘనపురం: మండలంలో ఎస్‌బీ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి ఇటీవల స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసిన జానకిరాములును ఆదివారం ఖిల్లాఘనపురంతో పాటు పలుగ్రామాల నాయకులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని పద్మశాలి కల్యాణ మండపంలో కాగితా మధు ఆధ్వర్యంలో ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. స్వచ్ఛందంగా పదవీ విరమణ పొందిన జానకిరాములు స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన శేఖర్ ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఆగారం ప్రకాష్, సింగిల్‌విండో ఉపాధ్యక్షులు క్యామ రాజు, విక్రం, గోనెల శ్రీను, బుచ్చిబాబుగౌడు, గోపాల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

వనపర్తిటౌన్: 20 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న స్నేహితులంతా ఒక చోట చేరి అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 2003–2004 విద్యాసంవత్సరానికి చెందిన హరిజనవాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. అప్పట్లో బోధించిన ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, రమాకాంత్, సుమిత్రమ్మ తదితరులను సన్మానించి ఆశీర్వాదం పొందారు. బ్యాచ్‌లో డాక్టర్, ఇంజినీర్, డిగ్రీ కాలేజీ లెక్చరర్, పోస్టాఫీస్‌లో ఆయా రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ, సొంత వ్యాపారాల్లో స్థిరపడిన విద్యార్థులను దీవించారు.

గంగమ్మ ఒడికి మహా గణనాథులు



ఆత్మకూర్‌లోని అంబేద్కర్ నగర్ వినాయకుడి నిమజ్జనంలో పాల్గొన్న మహిళలు

- రూ.2.50 లక్షలకు లడ్డు వేలం
- వేలాదిమంది భక్తులమధ్య నిమజ్జనోత్సవం

ఆత్మకూర్: ఆత్మకూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్, ఇంద్రానగర్, వినాయక నగర్, తెలుగు వీధిలో ఏర్పాటు చేసిన మహా గణనాథులను భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం గంగమ్మ ఒడికి చేర్చారు. వినాయక నగర్‌లో జరిగిన లడ్డు వేలం పాటలో తెలుగు నాగేష్ రూ.2.50 లక్షలకు దక్కించుకున్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్రగీత కార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేషం నాగరాజుగౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జనోత్సవంలో నృత్యాలు చేసి అలరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఆత్మకూర్‌లోని ఇంద్రానగర్ వినాయకుడి నిమజ్జనోత్సవం

మధనాపురం: గణేశ్ ఉత్సవాల్లో భాగంగా భక్తులతో పూజలందుకున్న గణనాథుడు ఆదివారం నిమజ్జనానికి బయలు దేరాడు. మండలంలోని దుప్పల్లిలో గణపయ్య 15రోజులు పూజలందుకున్నాడు. ఆదివారం భక్తి శ్రద్ధలతో ప్రజలు, భక్తులు, మహిళలు బొడ్డెమ్మలు, కోలాటాలు వేస్తూ, భజనలు చేస్తూ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.